## గేట్ల రాజకీయం మాని.. కరెంట్ సంగతి చూడు

**ఎన్టీపీసీతో వెంటనే విద్యుత్తు ఒప్పందాలు చేసుకోవాలి • ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీజేపీ ఎంపీ లక్ష్మణ్ డిమాండ్**

హైదరాబాద్, మార్చి 22 (నమస్తే తెలంగాణ): సీఎం రేవంత్‌రెడ్డి గేట్లు ఎత్తే రాజకీయం మాని, రాష్ట్రానికి విద్యుత్తు సరఫరా చేసే సంగతిని చూడాలని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. విభజన చట్టానికి అనుగుణంగా ఎన్టీపీసీలో 4,000 మెగావాట్ల విద్యుత్తు ప్లాంట్ నిర్మిస్తే, 85 శాతం విద్యుత్తు తెలంగాణకు వాటాగా రావాల్సి ఉన్నదని వివరించారు. ఇప్పటికే 1,600 మెగావాట్ల విద్యుదుత్పత్తి మొదలైందని తెలిపారు. మిగతా యూనిట్ల కోసం ఒప్పందం చేసుకోవాలని ఎన్టీపీసీ వరుసగా లేఖలు రాసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కూడా జనవరిలో రెండు సార్లు లేఖలు రాసిందని, అయినా పట్టించుకోలేదని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం స్పందించకపోతే ఆ విద్యుత్తును వేరే రాష్ట్రానికి మళ్లిస్తామని ఎన్టీపీసీ హెచ్చరిస్తున్నదని చెప్పారు. వేసవి మొదలుకాగానే కరెంటు కోతలు మొదలు పెట్టారని ధ్వజమెత్తారు.






# 24 వేల కోట్లు ఏం చేశారు?

- రైతుబంధు 7,500 కోట్లు, 100 రోజుల అప్పు 16,500 కోట్లేవి?
- రైతులకు భరోసా ఇవ్వలేని సర్కారు
- పంట నష్టం అంచనాలో విఫలం
- సీఎం, మంత్రుల స్పందన ఏది?
- మంత్రి తుమ్మల అబద్ధపు మాటలు
- బీఆర్ఎస్ హయాంలో ఎకరానికి రూ.10 వేల నష్టపరిహారం ఇచ్చాం
- అక్రమాల కోసమే కొందరు పార్టీలు జంప్
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి


తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి 22 (నమస్తే తెలంగాణ): కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు కింద సిద్ధం చేసిన రూ.7,500 కోట్లు, గత వంద రోజుల్లో చేసిన అప్పు రూ.16,500 కోట్లు.. మొత్తంగా రూ.24 వేలకోట్లు ఎక్కడికి పోయాయని కాంగ్రెస్ సర్కారును బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. ఈసీకి ఫిర్యాదు చేసి రైతుబంధు డబ్బులను రైతుల ఖాతాల్లో పడకుండా అడ్డుకున్నారని, ఇవ్వాళ ఆ డబ్బును ఎవరు వాడుకున్నారో తెలుసని అన్నారు. ఇంత వరకు రైతుబంధు అందరికీ ఇవ్వలేదని విమర్శించారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఎం శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్యదర్శి రూప్‌సింగ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. అకాల వర్షాలు, రాళ్ల వానతో రెండు లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగినా, పంట నష్టాన్ని అంచనా వేయటంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో నష్టం తీవ్రత ఎక్కువగా ఉన్నదని, రైతులకు భరోసా కల్పించేందుకు సీఎం, వ్యవసాయ శాఖ మంత్రి, ఇతర మంత్రులు ఎవరూ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించలేదని మండిపడ్డారు. 40 ఏండ్ల సుదీర్ఘ అనుభవం ఉన్నా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు పంటనష్టంపై పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని, కానీ, బీఆర్ఎస్ సర్కారులో ఎకరానికి రూ.10వేల పంట నష్టాన్ని ఇచ్చినట్టు వెల్లడించారు. ఏదో కొత్తగా ఇస్తున్నట్టు తుమ్మల చెప్తున్నారని అన్నారు. తమ హయంలో అకాల వర్షాలకు పంట నష్టం జరిగితే వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, మంత్రి సబితాఇంద్రారెడ్డి, తాను వికారాబాద్ జిల్లాలో పర్యటించి రైతులను పరామర్శించామని తెలిపారు. ఆ తర్వాతి రోజు స్వయంగా అప్పటి సీఎం కేసీఆర్ జిల్లాల్లో పర్యటించారని వివరించారు. ఖమ్మం జిల్లా బోనకల్లు, తొర్రూరు మండలం, నర్సంపేట, చొప్పదండికి వెళ్లి పంట నష్టాన్ని పరిశీలించారని గుర్తుచేశారు. నష్ట పరిహారానికి సంబంధించి రూ.151కోట్ల మొదటి దశ జీవో, రెండో దశలో నష్టపరిహారం అంచనా వేసి 3 వేల గ్రామాల్లో 2.79 లక్షల మంది రైతులకు చెందిన రూ.3.04 లక్షల ఎకరాల్లో పంట జరిగిందని అంచనా వేశామని తెలిపారు. రూ.304 కోట్ల నష్టం జరిగిందని, దాని కోసం జీవో 19 విడుదల చేశామని చెప్పారు. పంటల పరిశీలనలో భాగంగా ఎమ్మెల్యే కాకున్నా తుమ్మల నాగేశ్వరరావును కేసీఆర్ హెలికాప్టర్‌లో ఎక్కించుకొన్నది నిజమా? కాదా? అని ప్రశ్నించారు. పాలేరు నియోజకవర్గంలో భక్తరామదాసు ఎత్తిపోథల పథకాన్ని అతి తక్కువ కాలంలో పూర్తి చేస్తే కేసీఆర్‌ను అపర భగీరథుడు అని తుమ్మల పొగిడింది నిజం కాదా? అని నిలదీశారు.

### సాగు, తాగునీళ్లేవి?

కేసీఆర్ హయంలో రైతులు అత్యధికంగా వరి పండించారని, దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలిచిందని పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. రైతులు మిర్చి అత్యధికంగా పండించారని, పత్తి విషయంలోనూ దేశంలో మూడో స్థానానికి చేరుకున్నామని వివరించారు. కాంగ్రెస్ పాలనలో రైతుల ఆత్మహత్యలు మొదలయ్యాయని, దొంగ కరెంట్ ఇచ్చి రైతులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. తమ హయంలో ఎండాకాలంలోనూ సాగు నీళ్లు ఇచ్చామని, సమ్మక్క బ్యారేజ్ దగ్గర నీళ్లను ఎందుకు ఎత్తిపోయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వానికి ఏం రోగం వచ్చింది? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాగు నీరు, తాగు నీరు ఎందుకు ఇవ్వడం లేదని నిలదీశారు.

### అక్రమాల కోసమే అధికార పార్టీకి జంపింగ్‌లు

అక్రమాలు చేయడానికే కొందరు అధికార పార్టీలోకి వెళ్తున్నారని, వారి అక్రమాలను బీఆర్ఎస్ పార్టీయే బయట పెడుతుందని పల్లా స్పష్టంచేశారు. కొంతమంది పిరికి పందలు, వ్యాపారమే రాజకీయమని, రాజకీయాలను భ్రష్టుపట్టించినవారు, సిగ్గూఎగ్గూ లేకుండా, ప్రజలు ఏమనుకుంటారోనన్న సోయిలేకుండా.. వ్యక్తిగత స్వలాభం కోసం ఇంకో పార్టీలోకి మారటం శోచనీయమని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నుంచి ఎన్నికైనవాళ్లు రాజీనామా చేసి వెళ్లాలని డిమాండ్ చేశారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులను బెదిరిస్తున్నది, కార్యకర్తలను జైల్లో పెడుతున్నది' అని ఆరోపించారు. ఎవరు ఎక్కడికి పోయినా తాము పోలీస్‌స్టేషన్‌కు వస్తామని, అందరినీ కాపాడుకుంటామని స్పష్టం చేశారు. బెదిరించి, అక్రమకేసులు పెట్టి ఇబ్బంది పెడితే వారికి తగిన శాస్తి తప్పదని హెచ్చరించారు.






## THE JUBILEE HILLS CO-OPERATIVE HOUSE BUILDING SOCIETY LTD.

(T.A. No. 173)

Jubilee Hills, Hyderabad - 500 171. Phone: 23540641, 23540642

**GENERAL BODY MEETING**
ON
**SUNDAY, 24th March, 2024**
At 11.00 A.M.

**NOTICE**

Notice is hereby given that a General Body Meeting of the Society will be held on **Sunday, 24th March, 2024 at 11.00 a.m.** at Jubilee Hills Co-operative House Building Society Community Hall/ Community Centre, Road No. 51, Jubilee Hills, Hyderabad - 500033, to transact the following business.

**Agenda:**

1. Confirmation of minutes of previous General Body Meeting held on 24.09.2023.
2. Report for the period from 01.08.2023 to 29.02.2024.
3. Action taken report on the minutes of the General Body Meeting held on 24.09.2023.
4. Statement of Receipts and Expenditure for the Year 2023-2024 and approval of budget estimates for the year 2024-2025.
5. Disqualification of non-traceable society members/members without plots on the following subjects:
   (I) Who fails to transact such minimum business or utilize minimum services or facilities in a year as may be specified in the bye-laws, TCS Act and rules
   (ii) Who fails to give information relevant to him/her to the society as specified in the bye-laws, TCS Act and Rules
6. Appointment of Internal Auditors
7. Finalization of site for Jubilee Hills Phase - IV for waitlisted members/members without plot.
8. Any other item with the permission of the Chair.

Dated: 15.02.2024

Sd-
(B. RAVINDRANATH)
President

Important Note:
1. Please carry a valid ID proof to attend the meeting.
2. Request all the members to inform society office in writing any changes in address.


